క్లుప్తంగా

బెస్ట్ బీఎల్ఓగా శ్రీదేవి



జేసీ మురళి చేతులు మీదుగా బెస్ట్ బీఎల్ఓ అవార్డు అందుకుంటున్న శ్రీదేవి

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో బెస్ట్ బూత్ లెవెల్ ఆఫీసర్‌గా 1, 2 వార్డులకు చెందిన ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శి శ్రీదేవి ఎంపిక య్యారు. గురువారం భీమవరం విష్ణు కళాశాలలో 13వ నేషనల్ ఓటర్స్ డే పురస్కరించుకుని జాయింట్ కలెక్టర్ మురళి చేతులు మీదుగా పట్టణంలోని 101వ పీఎస్‌కు చెందిన శ్రీదేవి బెస్ట్ బీఎల్ఓ అవార్డు అందుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మొగల్తూరు: స్థానిక సబ్ స్టేషన్ పరిధిలోని నాలుగు సచివాలయాలు, రామన్నపాలెం 1 సచివాలయ పరిధిలోనూ శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎలక్ట్రికల్, ప్లంబింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

నరసాపురం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసాపురంమండలం పెదమైన వానిలంక గ్రామంలో ఉన్న డిజిటల్ భవనంలో నిరుద్యోగులకు ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు నరసాపురం సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ చెప్పారు. శిక్షణ పూర్త యిన తరువాత ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవాలని చెప్పారు. 96667 71746, 79814 08883కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

పందులు, పశువులను రోడ్లపైకి వదలొద్దు


నరసాపురం: పట్టణంలో రోడ్లపై పశువులు, పందులు తిరుగుతున్నట్టుగా ఫిర్యాదులు వస్తున్నాయని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యజమానులు పందులు, పశువులను రోడ్లపైకి వదిలితే మున్సిపల్ ప్రజారోగ్య చట్టం ప్రకారం యజమానులపై చర్యలు తీససుకుంటామని హెచ్చరించారు. పందులు, పశువులను వేరే ప్రాంతాలకు తరలించడంతో పాటుగా భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పందులు, పశువులు రోడ్లపైకి రాకుండా కట్టడి చేసుకోవాలని కోరారు.

నారాసుర కామెడీ యాత్ర ప్రారంభం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: సరిగ్గా మాట్లాడడం రాని లోకేష్ పాదయాత్రపై తండ్రి చంద్రబాబు నాయుడు భారీ అంచనాలు ఊహించుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉందని డీసీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ విమర్శించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికే తన పచ్చ మీడియాతో జాకీలపై నడిపిస్తున్న టీడీపీని లోకేష్ పాదయాత్ర పేరు చెప్పి మరిన్ని గొడవలు సృష్టించి ఈసారి తన మీడియా ద్వారా హైడ్రాలిక్ జాకీలతో మరింత పైకి లేపాలని ఆశపడుతున్నాడన్నారు. జయంతికి వర్ధంతికి తేడా తెలియని ఈ నారా వారసుడు లోకేష్ పాదయాత్ర చేస్తే టీడీపీకి భారీ ప్రచారం వచ్చేస్తుంది అనుకోవడం భ్రమే నన్నారు. కార్యక్రమంలో బెజ్జవరపు నాగరాజు, చెన్ను విజయ్, జోగి వడ్డికాసులు, జోగాడ ఉమామహేశ్వరరావు, గంటా నరేష్, రేలంగి శ్రీను, పెచ్చెట్టి కృష్ణాజీ, అద్దాల నారయ్య, దిద్దే చిట్టిబాబు, త్సవటపల్లి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

జంతువులను రక్షించుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రమీలా రాణి

పెనుగొండ: జంతువులను రక్షించుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మన్నే ప్రమీలారాణీ అన్నారు. శుక్రవారం జంతు పక్షోత్సవాలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో నిర్వహించారు. జంతువులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పశువులను పెంచేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల రామకృష్ణ, ప్రిన్సిపాల్ టి.జెమిమా తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా


కాళీపట్నంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు


కాళీపట్నంలో పశు అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: నరసాపురం నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో విద్యుత్‌ను అందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. కాళీపట్నం తూర్పులో ప్రస్తుతం ఉన్న 5 మెగా వాట్ల విద్యుత సబ్‌స్టేషన్‌ను మరో రూ.80 లక్షలతో అభివృద్ధి చేసిన 10 మెగా వాట్ల విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రూ.100 కోట్లతో 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు నరసాపురంలో శంకుస్థాపన చేయించామన్నారు. ఇటీవల నరసాపురం మండలంలో 2.60 కోట్లతో చేపటనున్న విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశామన్నారు. కాళీపట్నం తూర్పులో నూతనంగా ప్రారంభించిన విద్యుత్ సబ్ స్టేషన్ ద్వారా సుమారు 10 గ్రామాలకు పూర్తిస్థాయిలో విద్యుత్ అందించడమే కాక లోవోల్టేజి సమస్య తీరుతుందన్నారు. గ్రామాల్లో నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేశామన్నారు.

పశు అంబులెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి

పాడి రైతులు పశు సంచార అంబులెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. ప్రభుత్వం ఇటీవల డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ కింద కేటాయించిన పశు సంచార అంబులెన్స్‌ను మండలానికి ఒకటి కేటాయించడంతో శుక్రవారం ప్రసాదరాజు కాళీపట్నం తూర్పు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార అంబులెన్స్‌లు రైతు ఇంటి ముందే వైద్య సేవలు అందిస్తారన్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే పశువైద్య శాలకు తరలించి చికిత్స అనంతరం అంబులెన్స్‌లోనే ఇంటికి చేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, సర్పంచ్‌లు మేడిది సౌజన్య, కవురు సావిత్రి, పడవల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు కై లా సుబ్బారావు, కవురు సీతామహలక్ష్మి, నాయకులు కర్రి ఏసుబాబు, దొంగ మురళి, ఆండ్రాజు చల్లారావు, దొంగ నాగముని, కవురు ఆదినారాయణ, కటికల సూర్యారావు, కొల్లాబత్తుల రవికుమార్, కుక్కల కృష్ణ మోహన్, తణుకుల వెంకన్న, వాసు, కవురు పెద్దిరాజు, పోతుల రమేష్, షేక్ బాషా, తన్నీడి గిరి, పోతుల రమేష్, కొల్లాటి రాంప్రసాద్, కొత్తపల్లి బాబి, అల్లూరి రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి


సదస్సులో మాట్లాడుతున్న నారిన శ్రీనివాసరావు

నరసాపురం: చదవుకునే పిల్లలు అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థకు చెందిన ఉచిత న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, గన్నాబత్తుల శివాజీచక్రవర్తి సూచించారు. శుక్రవారం రాజరాజేశ్వరి థియేటర్ వద్ద ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్‌లో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞుజుజీ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినా, వారి చేష్టలు ఇబ్బందికరంగా అనిపించినా సమీపంలోని పెద్దలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజలు నమ్మరు


ఆచంటలో లబ్ధిదారులకు అందిన లబ్ధిని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఎన్ని ప్రయత్నాలు, పాదయాత్రలు చేసినా చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం ఆచంట పంచాయతీ పరిధిలోని వెన్నపు వారి పాలెం, గొల్లపల్లివారి చెరువు, ఎన్టీఆర్ కాలనీ, బాలం వారి పాలెం, రావిగుంటల్లో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించి లబ్ధిదారులకు అందిన లబ్ధిని వివరించి మరింత సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో చంద్రబాబు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ సంగతి ప్రజలకు ఇంకా గుర్తుందన్నారు. మూడేళ్ల పాటు సంక్షేమ పథకాలపై విమర్శలు చేసిన చంద్రబాబు, దత్తపుత్రుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీఎం జగన్ అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అన్నీ కొనసాగిస్తామంటూ సీఎం జగన్ పథకాలకు మద్దతు పలుకుతున్నారన్నారు. వాస్తవాలు ప్రజలు గ్రహించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎక్కడా పైరవీలు, లంచగొండితనం లేకుండా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అమలు చేశారన్నారు. దీంతో ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు అవాకులు చవాకులు పలుకుతున్నారన్నారు. ప్రజలందరూ సీఎం జగన్‌కు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, సర్పంచ్‌లు కోట సరోజనీ వెంకటేశ్వరరావు, రామన వీర్రాజు, జక్కంశెట్టి చంటి, జక్కంశెట్టి శ్రీరాములు, రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్, పార్టీ నాయకులు తప్పెట్ల వెంకట్రావు, కడలి నారాయణ ప్రసాద్, పెచ్చెట్టి సత్యనారాయణ, చిట్టిమోజేస్, నెక్కంటి రామలింగేశ్వర రావు, ముత్యాల నాగేశ్వరరావు, బాలాజీ, చంద్రశేఖర్, జక్కంశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ముఖ్యం


అధ్వానంగా ఉన్న డ్రెయినేజీని పరిశీలిస్తున్న కమిషనర్ శేషాద్రి

పాలకొల్లు సెంట్రల్: సమస్యలు ఎన్ని ఉన్నా అందులో ముందుగా ప్రజారోగ్య సమస్యలను పరిగణలోకి తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి తెలిపారు. శుక్రవారం స్థానిక 17వ వార్డు చిత్రావిచెరువు గట్టున పాత బ్యాంక్ కాలనీ ముఖదారమ్మ ఆలయం వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలతో అట్టకట్టేసి ఉన్న డ్రెయినేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ ఈ డ్రెయినేజీ పనులు ప్రారంభిస్తే లీగల్ సమస్యలు వస్తాయని చెపుతున్నారన్నారు. కాని అంతకన్నా ప్రజా సమస్యలు ముఖ్యమని అన్నారు. ఈ విషయంపై రికార్డులు పరిశీలిస్తామన్నారు. లీగల్ సమస్యలు వస్తాయని వదిలేస్తే ప్రజలు అనారోగ్యాలకు గురైతే ఎవరు సమాధానం చెపుతారని ప్రశ్నించారు. అవసరమైతే కోర్టుకు ఇక్కడ ఉన్న పూర్తి సమాచారాన్ని ఫొటోలతో సహా వివరిస్తామని తెలిపారు. పట్టణంలో ఇంత అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ ఎక్కడా చూడలేదన్నారు. ముందుగా డ్రెయినేజీలో సిల్ట్ తీయాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. లీగల్ సమస్యలు ఉంటే సంబంధిత న్యాయవాదులతో మాట్లాడి సమస్యకు పూర్తి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

వాసవీ శాంతి థాంలో నగరేశ్వరునికి భస్మాభిషేకం


నూతన ద్వాదశ జ్యోతిర్లంగ మందిరం

పెనుగొండ: అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాసవీ శాంతిథాంలో శుక్రవారం నగరేశ్వరునికి భస్మాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. వాసవీ శాంతిథాంలో 90 అడుగుల పంచలోహ వాసవీ మాత విగ్రహ నాల్గవ ప్రతిష్ఠాపనోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ద్వాదశ జ్యోతిర్లింగాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేసి ప్రత్యేక మందిరాన్ని నిర్మించి ప్రతిష్ఠించారు. జ్యోతిర్లింగాలతో పాటు పెనుగొండ నగరేశ్వరుని ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠించిన నగరేశ్వరునికి శుక్రవారం 50 కేజీల భస్మంతో భస్మాభిషేకం నిర్వహించారు. అనంతరం 108 నాగవల్లి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో పాల్గొనడానికి తమిళనాడు, కర్ణాటక, ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ రాష్ట్రాలనుంచి భక్తులు భారీగా తరలి వచ్చి అమ్మవారికి దర్శనం చేసుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. పూజా కార్య క్రమాల్లో క్షేత్ర పీఠాధిపతి కృష్ణానంద పురి స్వామిజీ పర్యవేక్షణలో ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ గోవిందరాజులు, ఉమా దంపతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై కూడా దృష్టిపెట్టాలి


అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న జేసుప్రసాద్


మొగల్తూరులో హాస్టల్ విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ దివ్యభారతి

నరసాపురం: విద్యార్థిలు చదువుతోపాటుగా ఆరోగ్యంపై కూడా దృష్టిపెట్టాలని నరసాపురం ఏరియా ఆసుపత్రి ఐసీటీసీ సెంటర్ హెల్త్ కౌన్సిలర్ జేసుప్రసాద్ సూచించారు. శుక్రవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద బీజీబీఎస్ మహిళా కళాశాల విద్యార్థులకు బీపీ తదితర పరీక్షలు చేసి ఆరోగ్య అవహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసు ప్రసాద్ మాట్లాడుతూ తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ప్రతీరోజూ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజీబీఎస్ మహిళా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

మొగల్తూరు: మొగల్తూరు 1 సచివాలయ పరిధిలోని బాలికల వసతి గృహంలోని 16 మంది విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ దివ్యభారతి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ వో ఆర్.శ్రీనివాస రావు, సిబ్బంది పి.శ్రీనివాస్, కె.సాంబశివరావు, మేరీ పుష్పరాజ్యం, హాస్టల్ వార్డెన్ ధరిణి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అండర్ 14, 17, 19 రోప్ స్కిప్పింగ్ పోటీలు

సాక్షి, భీమవరం: భీమవరంలోని బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో 66వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్ 14, 17, 19 బాల బాలికల రోపి స్కిప్పింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బ్రౌనింగ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ప్రెసిడెంట్ మేడిది జాన్సన్ శుక్రవారం తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి


గృహ నిర్మాణాలపై సమీక్ష చేస్తున్న గృహ నిర్మాణ శాఖ ఈఈ వారణాసి సుబ్రహ్మణ్య సిద్ధాంతి

యలమంచిలి: మేడపాడు గ్రామంలో ఐదు జగనన్న కాలనీలు ఉంటే కేవలం మూడు ఇళ్ల నిర్మాణం మాత్రమే ప్రారంభించడం సమంజసం కాదని గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారణాసి సుబ్రహ్మణ్య సిద్ధాంతి అన్నారు. గ్రామంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మాఘ మాసంలో మంచి ముహూర్తాలు ఉంటాయి కనుక వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శి మన్నే మాధురి, వీఆర్వో తోట శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పులపర్తి సునీల్‌లను ఆయన ఆదేశించారు. జగనన్న కాలనీలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులందరినీ పిలవమని చెప్పారు. కట్టుకోలేని స్థితిలో లబ్ధిదారులు ఉంటే మూడవ ఆప్షన్‌గా కాంట్రాక్టర్‌ను మాట్లాడి ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు. అప్పటికీ లబ్ధిదారులు ఆసక్తి కనపరచకపోతే మరొకరికి పట్టా ఇస్తామని చెప్పారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్ పల్లపురాజు ఉన్నారు.

నాట్లు వేయడంలో జాగ్రత్తలు పాటించాలి


దర్భరేవులో రైతుతో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ ఏడీ అనిల కుమారి

నరసాపురం రూరల్: దాళ్వా వరిసాగులో నాట్లు నాటడంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా తెగుళ్లను నివారించవచ్చని వ్యవసాయశాఖ ఏడీ అనిల కుమారి పేర్కొన్నారు. శుక్రవారం నరసాపురం మండలంలోని దర్భరేవు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వరినాట్లు వేసే సమయంలో నారు చివర్లు తుంచి నాటుకోవాలని తద్వారా కాండం తొలుచు పురుగు గుడ్ల సముదాయాన్నిను నాశనం చేయవచ్చని పేర్కొన్నారు. మార్కెట్లోని పురుగు మందుల డీలర్లు వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు మాత్రమే రైతులకు పురుగు మందులను అమ్మాలలని ఏడీఏ సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎం.సామ్యూల్ జాన్సన్ మాట్లాడుతూ జింకు ధాతులోపం నివారణకు చిలేటెడ్ జింక్ 12 శాతం మందును లీటరు నీటికి రెండు గ్రాముల మందును పిచికారీ చేయాలన్నారు. ఈ విధంగా వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుబ్బల మోహనరావు, వేజర్ల అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి స్నేహితుల సాయం


కాంబొట్లపాలెంలో పితాని సత్యనారాయణ తల్లికి ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహితులు

యలమంచిలి: తన మిత్రుడు ఆకస్మిక మరణాన్ని జీర్ణించుకోలేని మిత్రులు అతని కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచారు. కాంబొట్లపాలెం గ్రామానికి చెందిన పితాని సత్యనారాయణ 15 ఏళ్ల క్రితం పని కోసం దుబాయ్ వెళ్లాడు. అక్కడ ప్రమాదంలో వెన్నుముక దెబ్బతింది. చికిత్స అనంతరం అతంత మాత్రంగానే కోలుకున్నాడు. అతను వల్లూరు హైస్కూల్‌లో 1998–99లో పదవ తరగతి చదువుకున్నాడు. సంక్రాంతి సమయంలో పూర్వ విద్యార్థులంతా పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం పేరిట కలుసుకున్నారు. ఈ సమావేశంలో సత్యనారాయణ గురించి తెలుసుకుని అతనికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ లోపు ఈ నెల 24న సత్యనారాయణ అనారోగ్యంతో మరణించాడు. దీంతో దిగ్భ్రాంతి చెందిన మిత్రులంతా కలిసి రూ.56, 500 విరాళాలు సేకరించారు. ఆ నగదు తీసుకుని శుక్రవారం సత్యనారాయణ ఇంటికి వచ్చి మిత్రుని మరణానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్థానిక నాయకుడు అనిశెట్టి నవీన్ చేతుల మీదుగా నగదును సత్యనారాయణ తల్లికి అందజేశారు. కార్యక్రమంలో దివి రత్నంరాజు, కె శ్రీనివాసరావు, అనిశెట్టి శ్రీనివాసరావు, ఇర్రింకి మల్లేశ్వరరావు, కాపవరపు వెంకటేశ్వరరావు, పంది శివ, మామిడిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

భీమవరం(ప్రకాశం చౌక్): రోడ్డు భద్రతను అందరు భాద్యతగా తీసుకుని ప్రయాణించాలని భీమవరం డీఎస్పీ బి.శ్రీనాథ్ సూచించారు. 34 వ రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రారంభోత్సవ సభ భీమవరం ఆర్టీసీ డిపోలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎస్పీ బి. శ్రీనాథ్ మాట్లాడుతూ వాహనాలను నడుపుతున్న సమయంలో కచ్చితంగా భద్రత నియమాలు పాటించాలన్నా రు. నిర్లక్ష్యంగా ఉంటే భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని మన కోసం మన ఇంటివద్ద కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుందని వాహనదారులు దృష్టిలో పెట్టుకొవాలన్నారు. ద్విచక్రవాహనం నడపేవారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించడం తోపాటు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు శిక్షణ తీసుకున్న వారు కావడం నిబంధనలు పాటించడంవల్ల ఆర్టీసీబస్సులకు సంబంధించి ప్రమాదాలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు ఉంటారు కాబట్టి డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. బస్సు నిర్వహణలో ఆర్టీసీ అధికారులు ఎప్పటికప్పుడు దృష్టిపెట్టి గ్యారేజీ సిబ్బందికి సూచనాలు ,సలహాలు ఇస్తూ బస్సులు మంచి కండిషన్‌లో ఉండేలా చూడాలన్నారు. జిల్లా ప్రజారవాణా అధికారి ఎ.వీరయ్య చౌదరి మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ఆర్టీసీ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి బస్సులను మంచి కండిషన్‌లో ఉంచి ప్రయాణికులకు రవాణా సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం డిపో మేనేజర్ ఎస్ గిరిధర్ కుమార్, జిల్లా పర్సనల్ ఆఫీసర్ గీతా వాణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులతో ఎట్ హోం

భీమవరం(ప్రకాశం చౌక్): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం రాత్రి ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. చక్కని ఆహ్లాదకరం వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ దంపతులు పి. ప్రశాంతి, ఢీల్లి రావులు ఎట్ హోమ్ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు నిర్వహించిన మ్యూజికల్ చైర్ పోటీలు వంటి కార్యక్రమాల్లో జిల్లా అధికారులు అందరూ ఆనందంగా గడిపారు. ఎస్పీ యు.రవిప్రకాష్, జాయింట్ కలెక్టర్ జేవీ మురళి, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం .సూర్యతేజ , జిల్లా రెవెన్యూ అధికారి దాసి రాజు తదితరులు పాల్గొన్నారు.